## టి.ఎస్.పి.ఎస్.సి. బోర్డును

# వెంటనే రద్దు చేయాలి

- ప్రభుత్వమే దొంగలను దాచిపెడుతోంది
- సీఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ను విచారిస్తేనే వాస్తవం బయటకొస్తోంది
- మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు విమర్శ



**శామ్, సెప్టెంబర్25(కెరటం ప్రతినిధి)**

గ్రూప్-1 పరీక్షా పత్రాలను సంతలో కూరగాయల మాదిరిగా అమ్ముకుంటున్న టీఎస్పీఎస్సీ బోర్డును వెంటనే రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు అన్నారు. గ్రూప్-1 పరీక్షను రద్దు చేయడాన్ని విమర్శిస్తూ సోమవారం మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఆత్మ బలిదానాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కొలువుల కోసం సంవత్సరాలుగా వివిధ ట్రైనింగ్ సెంటర్లలో ప్రిపేర్ అవుతున్న లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలను నాశనం చేసే విధంగా గ్రూప్-1 పరీక్షా పత్రాలతో పాటు, అనేక ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్షా పత్రాలను బోర్డు సభ్యులే దొంగల్లాగా అమ్ముకున్నారని ఆరోపించారు. గ్రూప్-1 పరీక్ష పత్రాల లీకేజ్ వ్యవహారంలో బాధ్యత గలిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్కడా నోరువిప్పి మాట్లాడిన దాఖలాలు లేవని, అందుకే ఆయన పాత్ర ఉండే ఉంటదని ఆరోపించారు. ఇప్పటివరకు బోర్డు చైర్మన్ జనార్ధన్ రెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయలేదో చెప్పాలన్నారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ టాప్ ర్యాంకర్ పేరు ముఖ్యమంత్రి చెప్పగలరా అని నిలదీశారు. టీఎస్పీఎస్సీ బోర్డు ద్వారా ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షలు అన్నీ కూడా ప్రశ్నా పత్రాలు అమ్ముకున్నవేనని జరిగిన పరిణామాలను బట్టి అర్థమవుతుందన్నారు. సిబిఐ స్వయంగా స్వీకరించి ఎంక్వయిరీ చేసి, అసలు దోషులేవరో ప్రజా శ్రేయస్సు కొరకు తేల్చాలన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి బోర్డుని పూర్తిగా ప్రక్షాళన చేసి నూతన బోర్డు నియమించిన తర్వాతనే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఇంకా తమకు న్యాయం జరుగుతుందని వేచి చూస్తున్నారని కానీ ప్రభుత్వం మాత్రం దొంగలను దాచిపెట్టే దగ్గరే ఉందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్‌లను విచారిస్తేనే అసలు దొంగలు బయటపడతారని విమర్శించారు. ఎంతో డబ్బు, సమయం కేటాయించి తమ భవిష్యత్ కోసం పరీక్షలు రాసిన గ్రూప్-1 అభ్యర్థులకు లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

## కొత్తగూడెం జిల్లాకు వస్తా..

# నిధులు విడుదల చేస్తా..

### ప్రభుత్వ విప్ రేగాకు కేటిఆర్ హామీ..

- సెక్రటేరియట్‌లో కేటీఆర్‌ను కలిసిన విప్ రేగా
- జిల్లా పర్యటనకు రావాలని ప్రత్యేక ఆహ్వానం



**శామ్, సెప్టెంబర్25(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం జిల్లాకు వస్తానని... జిల్లా అభివృద్ధికి కావాల్సిన నిధులు విడుదల చేస్తానని తెలంగాణ రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హామీ ఇచ్చినట్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. హైదరాబాద్ సెక్రటేరియట్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లా పర్యటనకు రావాలని కేటీఆర్‌ని ఆహ్వానించారు. అనంతరం మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధి నిమిత్తం నియోజకవర్గ అభివృద్ధితో పాటు జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీలలో అభివృద్ధి నిమిత్తం నిధులు విడుదల చేయాలని కోరారు. దీనికి మంత్రి కేటీఆర్ స్థానికులంగా స్పందించి పర్యటనకు వస్తాను నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తెలిపారు.





## నిస్వార్థ సేవకుడు పండిట్ దీనదయాళ్

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీ రంగా కిరణ్

**శామ్, సెప్టెంబర్25(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో సోమవారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీ రంగా కిరణ్ మాట్లాడుతూ కొందరు మరణించేవరకు జీవిస్తారని, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారని, రెండవ కోవకు చెందిన వారు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అన్నారు. 1951లో రాజకీయ క్షేత్రం భారతీయ జనసంఘ్‌లో ప్రచారకులుగా చేరారు. ఆ పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా దేశ వ్యాప్తంగా పార్టీ విస్తరణలో క్రియాశీలక పాత్ర పోషించారు.పూర్వపు జనసంఘ్ సమస్తే ఇప్పటి బారతీయ జనతా పార్టీ అని ప్రస్తావించారు. శ్రీ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలతో నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ యాడ్లపల్లి శ్రీనివాస్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు పైడిపాటి రవీందర్ చుంచుపల్లి మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు,జిల్లా ఉపధ్యక్షుడు నాళ్ళ సోమిసుందర్, ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారి జల్లారాపు శ్రీనివాస్ రావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కటికాల రంజిత్ కుమార్, తదతరులు పాల్గొన్నారు.





## పలు గణేష్ మండపాలను సందర్శించిన కె.వి.రంగా కిరణ్

**శామ్, సెప్టెంబర్25(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం పట్టణంలోని బాధవత్ తండా, యన్కే నగర్ అంబేద్కర్ సెంటర్, రామాంజనేయ కాలనీ, వినాయక నవరాత్రి ఉత్సవంలో భాగంగా సోమవారం పలు గణేష్ మండపాలను సందర్శించిన కె.వి రంగా కిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొని విగ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ ఉపాధ్యక్షులు, దారా రమేష్ ప్రధాన కార్యదర్శి, జలారపు శ్రీనివాస్‌రావు ఉప కోశాధికారి, తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానము (గణేష్ టెంపుల్) నందు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ ఉపాధ్యక్షులు, దారా రమేష్ ప్రధాన కార్యదర్శి, వందనపు శ్రీధర్ గౌరవ అధ్యక్షులు, జల్లరపు శ్రీనివాసరావు ఉప కోశాధికారి, సుజాత, విజయలక్ష్మి పాల్గొన్నారు.



## విద్యార్థులకు పౌష్టికాహారంపై ప్రత్యేక

# చర్యలు తీసుకోవాలి

- నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్‌లకు శాఖ పరమైన చర్యలు తప్పవు
- ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం డేవిడ్ రాజ్
- విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ చర్యలపై కళాశాల వారీగా సమీక్ష
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రిన్సిపాల్‌లతో జూమ్ మీటింగ్



**శామ్, సెప్టెంబర్25(కెరటం ప్రతినిధి)**

గిరిజన సంక్షేమ శాఖ గురుకులం కళాశాల, పాఠశాలలో అలాగే ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందే విధంగా సంబంధిత ప్రిన్సిపాల్‌లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం నాడు తన చాంబర్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గురుకులం కళాశాల మరియు పాఠశాల ఈఎంఆర్ఎస్ మోడల్ పాఠశాలల ప్రిన్సిపాల్‌లతో జూమ్ మీటింగ్ ద్వారా గిరిజన విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కొరకు తీసుకుంటున్న చర్యలపై కళాశాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గురుకులం పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల డైట్ కి సంబంధించిన ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకొని మెనూ ప్రకారం తప్పనిసరిగా భోజనం అందించాలని, అలాగే ప్రతిరోజు ఉదయం విద్యార్థులు లేవగానే వారి దయనందన కార్యక్రమాలు, కాలకృత్యాలు తీర్చుకోగానే పాలు తప్పనిసరిగా అందించాలని, ప్రతి కళాశాల పాఠశాలలో కరెంటు, ఫ్యాన్లు తప్పనిసరిగా ఉండాలని, పిల్లల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన సంబంధిత ప్రిన్సిపాల్‌లకు శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో మ్యాట్రిన్, ప్లంబర్ ఎలక్ట్రిషన్ పోస్టుల కొరకు ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేయడానికి స్థానికంగా ఉన్న మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం కొరకు దరఖాస్తు చేసుకోమని ప్రకటన చేయడం జరిగిందని, ప్రతిరోజు వచ్చిన దరఖాస్తులను సంబంధిత రిజిస్టర్లో పొందుపరిచి అలాగే దరఖాస్తు యొక్క రుసుము 100 రూపాయలు చెల్లించిన వివరాలు ప్రతిదీ తేదీలవారీగా నమోదు చేసి ఎప్పటికప్పుడు సమాచారం మాకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఏవో నరేందర్ రావు, మరియు గణేష్ తదితరులు పాల్గొన్నారు.






## నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న పొంగులేటి

**శామ్, సెప్టెంబర్25(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని పలు గణేష్ మండపాలను దర్శించుకోవడానికి వచ్చిన టీపీసీసీ ప్రచార కమిటీ కొ -చైర్మన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ డిక్లరేషన్ సభ్యులు, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములకు మండప నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. గణనాథుని సందర్శించిన పొంగులేటి బృందం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, యూత్ సభ్యులను ఆయన అభినందించారు. మండపాల వద్ద మహిళలు, యువతను ఆత్మీయంగా పలకరిస్తూ, వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. గణపతి మండపాలను నిర్వహించిన సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ళ మురళి, నాగేందర్ త్రివేది, కనకరాజు, జారే జానకి రెడ్డి, శివారెడ్డి, రామారావు, ఇజ్జగాని రవి గౌడ్, లక్కినేని సాయి, పూణెం శ్రీనివాస్, మైనార్టీ నాయకులు గౌస్ భాయ్, అయూబ్ ఖాన్, సత్యనారాయణ రెడ్డి, సుప్రియ ఆకులూరి, సుందర్లాల్ కోరి,దుర్గారాశి సతీష్, కలకోటి రాజు, మహేష్, అడప నవీన్, నాగేశ్వరరావు, నిరంజన్ రెడ్డి, శ్యామ్, నరేష్, పండు, ప్రవీణ్, కొంచెం వెంకటేష్,కాకా రమేష్, నాగేందర్, శీనన్న అభిమానులు పాల్గొన్నారు.





## అన్నదాన కార్యక్రమలలో పాల్గొన్న రంగా కిరణ్

**శామ్, సెప్టెంబర్25(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: పాల్వంచ వికలాంగుల కాలనీ, పాత పాల్వంచ రామనంద తీర్థ కాలనీలో గణేష్ మండపాలను కొత్తగూడెం ఉత్సవ కమిటీ అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ సందర్శించారు. అనంతరం పలు మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి, భారతీయుల అతి ముఖ్య పండుగలలో ఇది ఒక పండగ. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు. భాద్రపదమాసం శుక్ల చతుర్థి మధ్యాహ్న శుభ సమయంలో హస్త నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభం అవుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలచేరువు శ్రీనివాస్, పాల్వంచ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, గడిదేసి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు, జల్లారాపు శ్రీనివాస రావు, రాపాక రమేష్, కటీకల రంజిత్, గాడదేసి రోహిత్, గడదేసి సాయి భారత్, గడ్డం అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# టీఎస్పీఎస్సీ చైర్మన్‌ను బర్తరఫ్ చేయాలి

- గ్రూప్ వన్ పరీక్షల్లో నష్టపోయిన ఒక్కొక్క అభ్యర్థికి లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



కొత్తగూడెం కలెక్టరేట్ :సెప్టెంబర్ 25

అవినీతికి అడ్డాగా మారిన టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని,గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ మళ్లీ రద్దు కావడంతో అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారని,కావున వారికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు పరిహారం చెల్లించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా పార్టీ శ్రేణులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డి,ముఖ్యమంత్రి కల్వకుంట్ల కుటుంబం కలిసి మార్కెట్లో చేపలను అమ్మినట్లు టీఎస్పీఎస్సీ లో జరిగే పరీక్షల ప్రతీ ప్రశ్నాపత్రాలు అమ్ముతున్నారని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం మీద,టీఎస్పీఎస్సీ బోర్డుమీద నిరుద్యోగులకు నమ్మకం పోయిందన్నారు.ఎన్నో ఆశలతో తల్లిదండ్రులు కష్టనష్టాలకోర్చి డబ్బులు పంపిస్తుంటే నిరుద్యోగులు ఏండ్ల తరబడి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని కానీ కెసీఆర్ నిరుద్యోగుల నోట్లో మట్టి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పేపర్ లీకేజీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పరీక్షకు హాజరైన వారి కన్నా 270 ఆన్సర్ షీట్లు ఎక్కువ ఎందుకు ఉన్నాయో ప్రభుత్వం జవాబు చెప్పాలన్నారు దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న టీఎస్పీఎస్సీ చైర్మన్ ను తక్షణమే భర్తరఫ్ చేయాలని, బోర్డును పూర్తిగా రద్దు చేసి కొత్త కమిటీని ఎన్నుకున్న తర్వాతే టీఎస్పీఎస్సీలో పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.పేపర్ లీకేజీల సూత్రధారులు ముఖ్యమంత్రి కార్యాలయంలోనే ఉన్నారని ఆరోపించారు.రానున్న ఎన్నికల్లో టీఎస్పీఎస్సీ తీరువల్ల నష్టపోయిన అభ్యర్థులు వారి వారి గ్రామాల్లో తిరిగి బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయేలా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కేసుపాక వెంకట రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్, జిల్లా సలహాదారు గంధం మల్లికార్జునరావు జిల్లా మహిళా కన్వీనర్ బండి రమణి,జిల్లా కార్యదర్శి తంబర్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంపై

# నేడు రౌండ్ టేబుల్ సమావేశం

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

శామ్, సెప్టెంబర్25(కెరటం ప్రతినిధి)



అర్హులైన జర్నలిస్టులకు ఏండ్ల స్థలాలు మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండుపై మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నందు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. సోమవారం శేషగిరిభవన్లో అయన మాట్లాడుతూ ఇండ్ల స్థలాలకు జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాలు సుదీర్ఘకాలంగా పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందిం చడం లేదని అన్నారు. జర్నలిస్టులకు మంజూరు చేసేందుకు ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ వారిపట్ల వివక్షత ప్రదర్శిస్తున్నారని అన్నారు. మంగళవారం నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు. సమావేశానికి వామపక్ష, విపక్ష పార్టీలు, ప్రజా, సామాజిక, కార్మిక సంఘాలను, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులను అహ్వానించినట్లు సాబీర్ తెలిపారు.



## 16వ వార్డులో అన్నదానం

శామ్, సెప్టెంబర్25(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో అన్నదానం కార్యక్రమము బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు నిర్వహించారు. కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధి 16వ వార్డు నందు కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ బీసీ సెల్ అద్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు అధ్వర్యంలో వినాయక మండపంలో అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్నీ దానాల కంటే ఆన్నదానం మిన్న వినయ మండపంలో అన్నం తినడం చాలా పుణ్యం కలుగుతుంది, వినాయకుడి దయ కృపా నియోజకవర్గ ప్రజలందరి పై ఉండాలని కోరారు.



# 108 నైవేద్యాలతో ప్రత్యేక పూజలు

- స్పార్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సఫాయి బస్తీలో సంబురంగా నవరాత్రి ఉత్సవాలు
- 8వ రోజు 108 దీపాలతో శిలశివలింగారంతో పూజలు
- 108 దీపాలు వెలిగించిన మహిళలు

శామ్, సెప్టెంబర్25(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా వరసిద్ధి వినాయక మండపం నవరాత్రుల పూజలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. స్పార్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం సఫాయి బస్తీలో మహిళలందరూ కలిసి చక్కెర పొంగలి వడపప్పు వుండ్రాళ్ళు పాలపడిదలు శెనగ గుగ్గిళ్ళు పులిహోర పరమాన్నం పంచామృతం ఇలా 108 నైవేద్యాలతో గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరసిద్ది వినాయకుడికి ఇష్టమైన నైవేథ్యాలను సమర్పించి ప్రజలందరినీ చల్లగా చూడాలని వేడుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు సోమవారం శిలలింగాకారం వేసి శివ పూజ చేశారు. అనంతరం 101 దీపాలతో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మహిళలు గణనా ధుడికి, శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సకల విఘ్నాలు తొలగించే అవిఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలి కోరుకున్నారు. కుల మతాలకతీతంగా ఈ వినాయక నవరాత్రీ ఉత్సవాలను జరుపుకోవడం సంతోషంగా ఉందని, అలాగే ఈరోజు ఇంత పెద్ద ఎత్తులో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. మహిళలు అందరూ కలిసి వినాయక మండపంలో వరాలు ఇచ్చే వరసిద్ది వినాయకుడికి పూజలు చేసి అందరం పసుపు కుంకుమలతో పిల్లా పాపలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సిరిసంపదలతో నిండు నూరేళ్ళు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు రాధిక, సంధ్య, శ్రీలక్ష్మి, వాణి, భాగ్య, వెంకటేశ్వరి భవాని, శివ రంజని, స్పార్క్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

